మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# సహాయక చర్యలు వేగవంతం

### అటానమస్ హైడ్రాలిక్ పవర్ రోబో ద్వారా సహాయక చర్యలు

### ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో రోబోటిక్ సహాయంతో సహాయక చర్యలు ముమ్మరం

**నాగర్ కర్నూల్ ప్రతినిధి, మార్చి 12 ప్రభాతవార్త:** ఎస్ఎల్‌బిసీ టన్నెల్లో సహాయక చర్యలను ప్రభుత్వం మరింత వేగవంతం చేసింది. దేశంలోనే అత్యధిక టెక్నాలజీని ఉపయోగించి రోబోల ను సైతం ఉపయోగిస్తూ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నది. బుధవారం డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కు మార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదా వత్ సంతోష్, ఎస్ఎ ల్‌బిసి టన్నెల్ ఆఫీస్ లో సహాయక చర్య లపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు అన్వీ రోబోటిక్స్ సంస్థకు చెందిన అటా నమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోను ప్రమాద ప్రదేశానికి తీసుకెళ్లారు. రోబో ద్వారా టన్నెల్ లోపల ఉన్న శిథిలాలను తొలగించడం, భూమిని తవ్వడం, వంటి సహాయక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. రోబో మానవ సహాయక సిబ్బంది చేరలేని ప్రమాదకర ప్రాంతాల్లో పనిచేయడం, మనుషుల కన్నా 15 రెట్లు అత్యధిక సామర్థ్యంతో రోబో పనిచేయడం ప్రత్యేకత అని, ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో సహాయక చర్యలను వేగంగా పూర్తి చేయడానికి ఎదురవుతున్న అడ్డంకులను అధిగమించేందుకు సహాయక చర్యలను మరింత వేగంగా, సమర్థంగా ముందుకు తీసుకెళ్లే తీసుకెళ్లడానికి రోబోలు ఉపయోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. టన్నెల్ లోపల ఉన్న శిథిలాలు, మట్టి కుప్పలు, తేమ, ఆక్సిజన్ సమస్యలు వంటి అడ్డంకులను దృష్టిలో పెట్టుకొని, రోబోలను రంగంలోకి దించినట్లు తెలిపారు. అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబో ద్వారా 40 బీశి పంపు సహాయంతో బురదను బయటికి పంపనున్నారు. ఈ రోబో గంటకు 5000 క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించే సామర్థ్యం కలిగి ఉందని అధికారులు తెలిపారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు, రోబోను పరిశీలించిన అనంతరం, అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోతో విజయ్, అక్షయ్ తమ బృందంతో కలసి లోకో ట్రెన్ ద్వారా టన్నెల్ లోపల ప్రమాద ప్రదేశానికి వెళ్లారు. ప్రస్తుతం సహాయక చర్యల్లో 12 కేంద్ర, రాష్ట్ర సంస్థలకు చెందిన బృందాలు 24 గంటలు పూర్తి స్థాయిలో పనిచేస్తున్నాయి. మానవ సహాయక బృందాలకు అవసరమైన సామాగ్రి, నీరు, మెడికల్ సపోర్ట్, ఆక్సిజన్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.







సహాయక చర్యలను చేపడుతున్న అధికారులు



## గురుప్రీత్ సింగ్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందజేత



మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న దృశ్యం



రూ.25 లక్షల చెక్కు అందజేస్తున్న అధికారులు

నాగర్ కర్నూల్ జిల్లా దోమల పెంట వద్ద జరిగిన ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాదంలో మృతి చెందిన రాబిన్స్ ఇండియా కంపెనీలో ఎరెక్టర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న పంజాబ్‌కు చెందిన గురుప్రీత్ సింగ్ మృతదేహాన్ని అతని స్వగ్రామానికి తరలించి, భార్య రజ్వీందర్ కౌర్‌కు అప్పగించినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. గురుప్రీత్ సింగ్ కుటుంబానికి ఆర్థిక సహాయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియాను అందజేసినట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

# సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్ష పాతి :ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

**గద్వాల, మార్చి 12 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం రైతులకు 200 ట్రాన్స్ ఫార్మర్స్ ను పంపిణీ చేసి, లో ఓల్టేజీ సమస్య నివారించి 24 గంటల పాటు నాణ్య మైన విద్యుత్‌ను పంపిణీ చేయటం జరిగిం దని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. ధరూర్ మండల కేంద్రము సబ్ స్టేషన్ దగ్గర రైతులకు సంబంధించిన ట్రాన్స్ ఫార్మర్స్‌ను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గద్వాల నియోజకవర్గం సంబంధించిన 200 ట్రాన్స్ఫార్మర్స్, ప్రొసీడింగ్ పత్రాలను రైతులకు ఎమ్మెల్యే ఇచ్చారు. గద్వాల నియోజకవర్గంలో 7 గ్రామాలలో నూతన సబ్ స్టేషన్లు మంజూరు కావడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేలుగా వున్నా ఉన్న నాయకులు రైతులను పట్టించుకు న్న పాపాన పోలేదన్నారు. రైతులు కరెంటు కోసం ఎన్నో ఇబ్బందులు పడే వారన్నారు. కరెంటు లేక, సరైన పంటలు లేక అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకునేవారన్నారు. గతంలో పాలించిన నాయకులు గ్రామా లలో సరిగ్గా విద్యుత్ లేక ఎంతో మంది ఇబ్బందులను పడే వారన్నారు. రైతులైతే పంట పొలాల పండగ కాక సరైన నీళ్ల వసతి లేక ఎన్నో ఇబ్బందులు పడి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లేవాడు అని పేర్కొన్నా రు. నేను ఎమ్మెల్యేగా గెలిచి నప్పటి నుండి ఈ ప్రాంతంలోని రైతుల యొక్క కష్టాలను తీర్చాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యంగా తాగు నీరు ,విద్యుత్తు వంటి సమస్యలతో ఎంతోమంది రైతులు ఇబ్బంది పడుతున్నారని విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలో 200 కోట్లతో రూపాయలు దాదాపుగా 500 పైగా ట్రాన్స్ఫార్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవి ధంగా ప్రతి మండలంలో ట్రాన్స్ఫారంలు పంపిణీ చేయడం జరిగింది. రైతులకు నీటి సమస్యను విద్యుత్ సమస్యను లేకుండా కొంతమేరకు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం గారి, విద్యుత్‌శాఖ మంత్రివర్యులు నేతృ త్వంలో రైతులకు 24 గంటల కరెంటు రెండు పంటలకు చివరి ఆయక ట్టు వరకు నీటిని అందజేయడం జరుగుతుంది. ఏప్రిల్ లో పదవ తేదీ వరకు ప్రతి ఒక్క రైతుకు చివరి ఆయకట్టు వరకు విడతల వారిగా నీటిని అందించే విధంగా నా వంతు కృషి చేస్తానని రైతులు ఎవరు కూడా అధైర్య పడకండి వద్దని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గద్వాల నియో జకవర్గం ప్రజలకు కరెంట్ అందజేస్తూ త్వరలోనే కొన్ని గ్రామాలకు సబ్ స్టేషన్లు మంజూరు కావడం జరిగింది. త్వరలోనే వాటిని కూడా సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేసుకొని గ్రామాలలో లో ఓల్టేజ్ సమస్యలను లేకుండా చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో కరెంటు లేకపోతే ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి ఉంటుంది. కాబట్టి ప్రతి ఒక్కరు సమన్వయంతో విద్యుత్తును ఉపయోగించుకోవాలని కోరారు. విద్యుత్ అధికారులకు శ్రమకు విలువ కట్టలేదని ఏ ఒక్క చిన్న గా విలువైన వ్యాపార సంస్థ అయిన పెద్ద ఇండస్ట్రీ అయిన ప్రతిదానికి కరెంటు ఉండాల్సిందే కాబట్టి కరెంటు అధికారులు అనునిత్యం పనిచేయ డం జరుగుతుంది. కొన్ని సందర్భాలలో కరెంటు పోవడంతో ప్రజలు అధికారులను ప్రజాప్రతిని తప్పుగా అర్థం చేసుకుంటారు. వారి సమస్యల ను అర్థం చేసుకొని వారికి సహకరించాలని కోరారు. భవిష్యత్తులో గద్వా ల నియోజకవర్గంలో ఏ ఈ గ్రామంలో కూడా లో వోల్టేజ్ కరెంటు లేకుండా చూసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మరికొన్ని గ్రామా లకు సబ్ స్టేషన్లు ట్రాన్స్ఫారంలో తీసుకువచ్చే విధంగా నా సాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కొరకు మీ అందరి ఆశీస్సులతో మరొక్కసారి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ అధికారులు,వ్యవసాయ మార్కెట్‌యార్డ్ ఛైర్మ న్ కురువ హనుమంతు,మాజీ జడ్పీచైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రం థాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకు లు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసిలు పద్మా వెంకటేశ్వర్ రెడ్డి, రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ సర్పంచ్‌లు ,నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రఘు వర్ధన్ రెడ్డి, ఉరుకుందు, మహబూబ్, నవీన్ రెడ్డి, శ్రీరాములు, కురుమ న్న, వీరన్న గౌడ్, నాగన్న, గోపి, మొయినుద్దీన్, యువ నాయకులు పురుషోత్తం రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ట్రాన్స్ఫర్మర్ లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, పూజ చేస్తున్న మాజీ జడ్పిటిసి పద్మవెంకటేశ్వర్ రెడ్డి

## నేటి నుండి నారదగిరి లక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు





నారగిరి కొండపై వెలసిన లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం (ఇన్‌సెట్లో) కొండపై స్వయంభుగా వెలసిన లక్ష్మి వెంకటేశ్వర స్వామి

**బిజినేపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:** వట్టెం నారగిరి కొండపై వెలసిన రాతి గుండుపై స్వయంభుగా వెలసిన అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గురువారం నుండి ప్రారంభం కానున్నాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలు శాలివాహన శకం 1801 నుండి ప్రారంభమై ఇప్పటికి నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. 13న స్వామివారి ఎదుర్కోలు గరుడ వాహన సేవ, 14న శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవం శేష వాహనంపై ఊరేగింపు రాత్రికి రథోత్సవ కార్యక్రమాలు ఉంటాయి. 15 సాయంత్రం శకటోత్సవం ఉద్దాలు రాత్రికి దూపోత్సవం, 16న చక్రతీర్థం రంగులు చల్లుకొనడం 17 నిత్యపూజలు జాతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకులు తిరుమలగిరి రత్నయ్య వేణుగోపాల్ వివరించారు.


## అసభ్య ఉపాధ్యాయుల సస్పెన్షన్

**పానుగల్, మార్చి 12 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలోన (కో ఎడ్యుకేషన్) విద్యార్థినిల పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేసి ఇద్దరు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని జారీ చేసినట్లు పాఠశాల ప్రధా నోపాధ్యాయులు విజయ్ తెలిపారు. ఈనెల 5న పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థిణిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు విద్యార్థిణిలు తల్లిదండ్రులకు ఫిర్యాదు చేయడంతో ఈ నెల 6న విద్యార్థిని ల తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలలో ఆందోళన చేపట్టారు. సమాచారం తెలుసుకున్న బి శ్రీనివాసులు పాఠశాలకు చేరుకుని విద్యార్థి సంఘాల నాయకులతో చర్చించి సమస్యను డిఈఓ దృష్టికి తీసు కెళ్లారు. డిఈఓ ఆదేశాల మేరకు విద్యార్థిణిలతో విచారణ జరిపి నివేదికను డీఈఓకు అందజేశారు. అదేవిధంగా మండల ప్రత్యేక అధికారిని డిఆర్డిఓ ఉమాదేవి ఈనెల10న పాఠశాలకు చేరుకుని విద్యార్థిణిలతో విచారణ జరిపా రు. డిఆర్డిఓ నివేదిక మేరకు డీఈఓ అబ్దుల్ ఘని బుధవారం సాయంత్రం విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులు రఘురాం ,చిన్న నాగన్నలను సస్పెండ్ చేసి ప్రధానోపాధ్యాయులు విజయ్ ఆంగ్లం ఉపాధ్యాయుడు కిరణ్ కుమార్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు విజయ్ తెలిపారు.

## చెంచుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 12 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా దోమ ల పెంట వనమయూ రి అతిథి గృహంలో బుధవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సం తోష్, అటవీ శాఖ అధికారి రోహిత్ గోపి డి ఆధ్వర్యంలో గవర్న ర్ పర్యటన సందర్భం గా చేయాల్సిన ఏర్పా ట్లను, చెంచు పెంటల లో చేపట్టాల్సిన అభి వృద్ధి కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చెంచుల అభి వృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందని, వారికి విద్య, వైద్యం, ఉపాధి అవకా శాలు, ఇల్లు, తాగునీరు, రహదారి సౌకర్యాలు వంటి ప్రాథమిక అవసరా లను మెరుగుపరచేందుకు వివిధ ప్రణాళికలు చర్యలు -మిగతా4లో..



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

### తల్లిదండ్రులకు నమ్మకం కల్పించేలా

## ఉపాధ్యాయులు కృషి చేయాలి

### - తెలంగాణ విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

**వంగూరు, మార్చి 12 ప్రభాతవార్త:** నాణ్యమైన విద్యాబోధన ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెంచి, ప్రభుత్వ పాఠశాల లకు, విద్యార్థుల సం ఖ్యను పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. బుధవారం వంగూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని ప్రాథమిక, ఉన్నత ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో రాబోయే రోజుల్లో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రణాళికలను క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి సలహాలు సూచనలను విద్యాశాఖ కమిషన్ సభ్యులు జోష్ణ శివారెడ్డి, విశ్వేశ్వర్‌లతో కలిసి విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్పించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పెంచేందుకు ఏ విధమైన రూపకల్పన చేస్తే అందుకు బాగుంటుందని, ఉపాధ్యాయుల అభిప్రాయాలను కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, సభ్యులు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. అందుకు ఏ విధమైన మార్పులు చేస్తే ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది, అందుకు ముఖ్యంగా ఉపాధ్యాయుల పాత్ర ఎలా ఉండాలని, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు పూర్తి విశ్వాసం నమ్మకం కల్పించేందుకు ఏ విధమైన మార్పులు అవసరమని, అందుకు ప్రభుత్వం నుంచి ఏ విధమైన సహాయం అవసరం అవుతుందనే అంశాలపై ఉపాధ్యాయులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. మండల పరిధిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు వివిధ అంశాలపై సలహాలను అందించారు. ఇంతకుముందు రంగపూర్ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల హాజరు బోధన పద్ధతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, వంగూరు మండల విద్యాశాఖ అధికారి మురళి మనోహరచారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల నుంచి సలహాలు సూచనలు వింటున్న తెలంగాణ విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

### వ్యవసాయ భూములు

# కోతకు గురవుతున్నాయి

### ఇసుక అనుమతులు ఆపండి

**ఖిల్లాఘణపురం,మార్చి12 ప్రభాతవార్త:** పంటలు పండే వ్యవసాయ భూములు కోతకు గురవుతున్నాయని ఇసుక అను మతులు నిలిపి వేయాలని మల్కిమి యాన్‌పల్లి గ్రామానికి చెందిన పలు వురు రైతులు కోరుతున్నారు. గ్రామ శివారు నుండి వెళ్తున్న పిల్లి వాగులో గత రెండు సంవత్సరములుగా ఇసుక తరలించడానికి రెవెన్యూ అధికారులు అనుమతులు ఇస్తున్నారని దీంతో అక్ర మంగా ఇసుక తరలించే ఇసుక రవా ణా దారులు పట్టా భూముల పేరుతో వాగు మధ్యలో 50 ఫీట్ల పొడవు 25 ఫీట్ల వెడల్పు 20 ఫీట్ల లోతుతో రైతులు గుంతలు ఏర్పాటు చేస్తున్నారని దీంతో ఇసుక తీయడంతో పైనున్న రైతుల భూములు వర్షాకాలంలో వరదలు రావడంతో భూమి కోతలకు గురవుతోందని ఎకరాలకు ఎకరాలే కొట్టుకుపోతుందని ఎవరికి చెప్పు కావాలో తెలియని పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెం డు సంవత్సరములుగా ఉధృతంగా పిల్లి వాగు ప్రవహిస్తుండ డంతో మల్కిమియాన్‌పల్లి శివారు నుంచి వెంకటంపల్లి శివారు వరకు ఎలాంటి చెక్ డాములు లేకపోవడంతో ఇసుక గోతులు తీయడం వల్ల భూములు కోతకు గురవుతున్నాయని రైతులు తెలిపారు. గత జులై మాసంలో కురిసిన భారీ వర్షాలకు పిల్లి వాగు వెంబడి ఉన్న పొలాలతో పాటు దళిత బందులో మంజూ రైన కోళ్ల ఫారాలు డైరీ ఫారములకు చెందిన పశువుల కొట్టాలు కొట్టుకుపోయాయని, అలాగే విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు వ్యవసాయ బోర్ మోటర్లు కొట్టుకుపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ కనిపించుకుని ప్రభుత్వం గుర్తించిన ఇసుక క్వారీల నుండి ఇసుక తరలించడానికి అనుమతులు ఇవ్వాలని కోరుతున్నారు.



వరదల వల్ల రెండు ఎకరాలకు పైగా కోతకు గురైన వ్యవసాయ భూమి

**ఇసుక తరలించడానికి పట్టా భూములలో అనుమతులు ఎలా ఇస్తారు**

వ్యవసాయం చేసుకునే పట్టా పొలాలు కోతకు గురవుతున్న ఇసుక తరలింపుకు అనుమతులు ఎలా ఇస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. రైతుల పట్టా పొలాలలో ఇసుకమేటలు వేసి ఇసుకను తరలించడం వల్ల భూములు వ్యవసాయం చేసుకోవడా నికి పనికి వస్తాయి అనుకుంటేనే పట్టా భూములలో ఇసుకను తరలించడానికి రెవెన్యూ అధికారులు అనుమతులు ఇవ్వాలని, కానీ మండల పరిధిలోని మల్కిమియాన్‌పల్లి పిల్లివాగులో గత ఏడాదిన్నరగా రెవెన్యూ అధికారులు ఇష్టా రాజ్యంగా అనుమ తులు ఇస్తున్నారని కింది ప్రాంతంలో ఉన్న రైతులు ఇసుకను తరలిస్తుండడంతో వాగుకు పైనున్న వ్యవసాయదారుల భూము లు కోతకు గురవుతున్నాయని వెంటనే ఇసుక అనుమతులు ఆపివేయాలని, ప్రభుత్వం గుర్తించిన అంతాయపల్లి కొత్తపల్లి వాగు నుండి ఇసుక తరలింపుకు అనుమతులు ఇవ్వాలని పిల్లి వాగు వెంబడి ఉన్న రైతులు కోరుతున్నారు.



వాగు ఉధృతంగా పరివాయిస్తుండడంతో కోతకు గురవుతున్న భూమి

## పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి విరాళాల సేకరణ

**ఆత్మకూరు, మార్చి 12 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో పెద్దమ్మ తల్లి గుడి పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు కాలనీలలో బుధవారం రోజు విరాళాల సేకరణ నిర్వహించారు. పట్టణంలో నిర్మించనున్న పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి దాతలు పెద్ద ఎత్తున సహకారం అందిస్తున్న నేపథ్యంలో పట్టణ ప్రజల భాగస్వామ్యం కూడా కల్పించాలని ఉద్దేశంతో పట్టణానికి చెందిన పలువురు యువకులు పెద్ద ఎత్తున విరాళాల సేకరణకు పూనుకున్నారు. బుధవారం రోజు చేపట్టిన విరాళాల సేకరణలో పట్టణానికి చెందిన ప్రముఖులు దిండే శ్రీనివాసుతు, కృష్ణ ముదిరాజ్ ,బాలకృష్ణ తదితరులతో పాటుగా పెద్ద ఎత్తున విరాళాల సేకరణకు పూనుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో పునర్నిర్మాణం చేపట్టనున్న పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఇప్పటికే పెద్ద ఎత్తున విరాళాలు సేకరణ జరిగిందని ప్రజల భాగస్వామ్యంతో పూర్తిస్థాయిలో నిర్మించేందుకు పట్టణానికి చెందిన పెద్దల సూచన మేరకు విరాళాల సేకరణ చేపట్టినట్లుగా వారు తెలిపారు.



గుడి నిర్మాణానికి విరాళాలు సేకరిస్తున్న దృశ్యం

## యూనియన్ బ్యాంక్ నూతన భవనం ప్రారంభం

**మల్దకల్, మార్చి 12 ప్రభాతవార్త :** మల్దకల్ మండల కేంద్రంలో బుధవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన భవనాన్ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సంఘ సభ్యులకు రూ .1 కోటి10 లక్షలచెక్కును అందజేశారు. అనంతరం వారు శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ ఈఓ సత్యచంద్రారెడ్డి దేవాలయంలో అర్చన నిర్వహించి స్వామి వారి శేషవస్త్రం బహుకరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ గంగాధరం, ఎల్ డి ఎం అయ్యప్ రెడ్డి, స్టాఫ్ నాగేంద్రబాబు, శివశంకర్ ,ఆశన్న ,అచ్యుత్ పరశురాముడు ,రఘు, ఉద్యోగి నాగరాజు, పట్వారి అరవిందరావు, దీరెంద్ర దాస్, చంద్రశేఖర రావు ,చంద్రశేఖర్ రెడ్డి ,నారాయణ తదితరులు పాల్గొన్నారు.



నూతన భవనాన్ని ప్రారంభిన సత్యనారాయణ

## విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరం

**నవాబుపేట, మార్చి 12 ప్రభాతవార్త :** విద్యార్థులకు మహబూబ్నగర్ ఎస్వీఎస్ మెడికల్ డెంటల్ సైన్సెస్ వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని కాకుండా జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు దంత వైద్య చికిత్స, స్క్రీనింగ్ శిబిరం దంత వైద్య కళాశాల వైద్యుల బృందము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దశరథ్ మాట్లాడుతు విద్యార్థులు దంత పరిరక్షణ పట్ల శ్రద్ధ తీసుకోవాలని, రోజు రెండు సార్లు చక్కగా బ్రష్ చేసుకోవాలని సూచించారు. అదే విదంగా తీపి పదార్థాలు, చాక్లెట్లు తినడము ద్వారా పళ్ళు పాడు కావటం జరుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇటువంటి దంత శిబిరాలు నిర్వహిస్తున్న ఎస్వీఎస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ దంత వైద్యులు, సహాయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## ప్రాథమిక స్థాయిలోనే సామర్థ్యాలను సాధించాలి

**ఉప్పునుంతల, మార్చి 12 ప్రభాతవార్త :** ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు తొలి మెట్టు సామర్థ్యాలను సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి చంద్రశేఖర్, పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెచ్ ఎం జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలపరిధిలోని ఉప్పరి పల్లి, యుపిఎస్ తాదురు, పిఎస్ కంసాని పల్లి, గట్టుకాడిపల్లి, పిఎస్ బాలికల, బాలుర ఉప్పునుంతల, పిఎస్ మర్రిపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. పాఠశాలకు మంజూరైన నిధుల వినియోగం, ఎఫ్‌ఎల్ఎన్ పరీక్షలు వాటికి సంబంధించిన రికార్డులు, విద్యార్థుల ప్రగతి నమోదు, రికార్డులు మధ్యాహ్న భోజన తదితర అంశాలపై పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులను సంపూర్ణంగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థుల బయోమెట్రిక్ అప్డేట్ యు డైస్ ప్లస్‌లో సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు.పాఠశాలలను సందర్శించిన వారిలో కాంప్లెక్స్ హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్ రెడ్డితో పాటు ఎంఇఓ చంద్రశేఖర్, జక్కా రామస్వామి, జగదీశ్వర్, అయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పాఠశాలను సందర్శించిన ఉపాధ్యాయ బృందం

## గ్రూప్2లో నల్లమల అణిముత్యం

**ఉప్పునుంతల, మార్చి 12 ప్రభాతవార్త :** అచ్చంపేట మాజీ ఎంపీపీ రామనాథం కుమార్తె మద్దెల శైలజ గ్రూప్ 2లో రాష్ట్ర స్థాయిలో 15వ ర్యాంకు సాధించింది. అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సమీప బంధువు మాజీ ఎంపిపి మద్దెల రామనాథం కుమార్తె శైలజ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలో అచ్చంపేట వాసి మద్దెల శైలజ 370 మార్కులతో రాష్ట్రంలో 15వ ర్యాంకు సాధించగా, గద్వాల జోన్‌లో మొదటి ర్యాంకు సాధించింది. దీంతో బుధవారం ఐఎన్‌టియుసి తాలుక అధ్యక్షులు మహబుబ్ అలీ, కాంగ్రెస్ సేవాదళ్ తాలుక అధ్యక్షుడు దేశపోగు జగదీశ్వర్, ఐఎన్‌టియుసి బల్మూర్ మండల ఉపాధ్యక్షులు రాజు, ఉస్మాన్, వెంకటేష్, మౌలానా, శ్రీరామ్ నాయక్, రాములు, వెంకటేష్, మహేష్ తదితరులు మద్దెల శైలజ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



శైలజను శాలువా కప్పి సన్మానిస్తున్న దృశ్యం

## మామిళ్ళపల్లి ఆలయంలో ఘనంగా పూజలు

**ఉప్పునుంతల,మార్చి12 ప్రభాతవార్త:** మండలంలోని మామిళ్ళపల్లి శ్రీలక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా రెండో రోజైన బుధవారం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు హోమములు, పూర్ణాహుతి, దేవతా హ్వానము, ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల వరకు ధ్వజారోహణం, తీర్థ ప్రసాద వితరణ ము, రాత్రి భేరి పూజ కార్యక్రమం, హంస వాహన సేవ, తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

**నేడు స్వామి వారి కళ్యాణోత్సవం....**

శ్రీ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు గురువారం శ్రీ స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 6 గం.ల నుంచి ఉదయం 9 గం.ల వరకు నిత్య హోమములు, బలిహరణం, వికాస తరంగిణి వారిచే విష్ణు పారాయణం, గరుడ వాహన సేవ, తీర్థ ప్రసాద వితరణ, మోహిని సేవ, ఉదయం 9.05 నిమిషాలకు ఎదుర్కోళ్లు, ఉదయం 10 గంటల 16 నిమిషాలకు కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, కార్యనిర్వాణాధికారి నరసింహులు తెలిపారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా.మల్లురవి, అచ్చంపేట, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేలు డా. చిక్కుడు వంశీకృష్ణ, కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, సిబిఎం ట్రస్టు చైర్పర్సన్ డా. చిక్కుడు అనూరాధ, కూచుకు ళ్ళ సరితలు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. స్వామివారి కళ్యాణోత్సవం తిలకించేందుకు వచ్చే భక్తులకు శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి, మామిళ్ళపల్లి ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావులు సంయుక్తంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని వారు కోరారు.



ధ్వజస్తంభానికి పూజలు చేస్తున్న అర్చకులు

# కంటి సమస్యలున్న విద్యార్థులకు అద్దాలు పంపిణీ చేసిన కలెక్టర్

**గద్వాల, మార్చి 12 ప్రభాతవార్త :** కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న పాఠశాల విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి మొదటి విడతగా 23 మంది విద్యార్థులకు కంటి అద్దాలను జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పంపిణీ చేశారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు కంటి అద్దాలను స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సంతోష్ కంటి అద్దాలను పంపిణీ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు తలెత్తకముందే విద్యార్థులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యల పట్ల వైద్యాధికారులు అవగాహన కల్పించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త కార్యక్రమాలైన నేషనల్ ప్రోగ్రాం ఫర్ కంట్రోల్ బ్లైండ్ నెస్/రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ పాఠశాలల్లో 5వ తరగతి నుండి 10వ తరగతి చదువుకుంటున్నా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి 1784 ముందు విద్యార్థులు కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. మొదటి విడతగా 361 మంది విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీలో భాగంగా బుధవారం బాలికల ఉన్నత పాఠశాలలో 23 మంది విద్యార్థులకు మొదటి విడతగా కంటి అద్దాలను పంపిణీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఆర్‌బిఎస్‌కే పథకం కింద విద్యార్థులకు కంటి సమస్యలు, అనిమియా ఇతర ఆరోగ్య సమస్యలను వైద్యనిపులతో గుర్తించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఆరోగ్య సమస్యలను అధిగమించాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత విద్యా కోసం జిల్లాలో అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రతి మండలంలో పదవ తరగతి అనంతరం ఇంటర్, డిగ్రీ విద్యతో పాటు వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యాపరంగా వెనుకబడిన గట్టు కేటి దొడ్డి మండలాల నుండి 9 మంది విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధించడం జరిగిందని, ఒక విద్యార్థికి గద్వాల మెడికల్ కళాశాలలోనే సీట్ లభించింది అని అన్నారు. విద్యార్థులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. బాలికల పాఠశాలలో మరుగుదొడ్లు సరిపోవడం లేదని ఒక విద్యార్థి జిల్లా కలెక్టర్ కు విన్నవించుకోగా, వెంటనే జిల్లా కలెక్టర్ స్పందిస్తూ అదనపు మరుగుదొడ్ల నిర్మాణం కోసం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం, ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల నుండి నిధులు కేటాయించి మరుగుదొడ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ నెల 21వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలు బాగా రాసి 10 జిపిఎ సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానించడం జరుగుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు.

గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతో వైద్యాధికారులతో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కేటి దొడ్డి మండలంలో 25 ఎకరాల స్థలంలో 200 కోట్లతో గురుకుల పాఠశాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ కృషితో జిల్లాలోని అన్ని మండలాలలో 40 శాతం విద్యను అభివృద్ధి పరచడం జరిగిందని, ఇందులో భాగంగా గట్టు మండలంలోని 9 మంది విద్యార్థులు మెడిసిన్ కు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లాలో మెడికల్ కళాశాలతో పాటు ప్యారా మెడికల్ కళాశాల, ఇంటర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను మంచి విద్యను అందించేందుకు ప్రోత్సహించి పాఠశాలలకు పంపాలని కోరారు. జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల తప్ప అన్ని రకాల కళాశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉన్నత విద్యకు దూరప్రాంతాలకు వెళ్లకుండా గద్వాల జిల్లాలోని అన్ని సదుపాయాలతో ఉన్నత విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి సిద్ధప్ప, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జహురుద్దీన్, వైద్యశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



కంటి అద్దాల పంపిణీలో మాట్లాడుతున్న కలెక్టర్ ,చిత్రంలో ఎమ్మెల్యే

## పంటల నమోదు సర్వే పక్కాగా నిర్వహించాలి

**పెబ్బేరు, మార్చి 12 ప్రభాతవార్త :** జిల్లాలో డిజిటల్ క్రాప్ బుకింగ్ (పంటల నమోదు) సర్వే పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావు పల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రాప్ బుకింగ్ సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. నాగరాజు అనే రైతు వ్యవసాయ పొలం వద్ద పంట వివరాల నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. అదే విధంగా పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. డి ఎం ఎఫ్ టి నిధులతో నిర్మిస్తున్న రెండు మరుగుదొడ్లను కూడా నెలాఖరు లోపు పూర్తి చేయాలన్నారు. రైతులు సాగు చేస్తున్న పంటకు సంబంధించిన అన్ని వివరాలను పక్కాగా క్రాప్ బుకింగ్ సర్వేలో నమోదు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతుతో మాట్లాడుతూ ఏ రకం వరి వేశారు, పంట సాగు చేయడానికి అనుకూలమైన వాతావరణం ఉందా, నీటి వనరుల కోసం దేనిపై ఆధారపడ్డారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎరువులు ఎక్కడ కొంటున్నారు? ట్రేడర్లు నాణ్యమైన ఎరువులు ఇస్తున్నారా లేదా అని ఆరా తీశారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారి గోవిందు నాయక్, కొత్తకోట తహశీల్దార్ వెంకటేశ్వర్లు, పెబ్బేరు తహశీల్దార్ లక్ష్మి, పంచాయతీరాజ్ ఏఈలు నరేష్, కార్తీక్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



పంటల సర్వే పై అధికారుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ సురభి

## ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలంటూ ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

**ఆత్మకూరు, మార్చి 12 ప్రభాతవార్త :** సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ఎస్సీ మాదిగ ఉపకులాల వర్గీకరణ అమలు చేసిన తర్వాతే ఉద్యోగాల నియామకాల ప్రక్రియ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్ పట్టణంలోని మున్సిపల్ పార్క్ ఆవరణలో రిలే నిరసన దీక్షలు చేపట్టారు. నిరసన దీక్షలను ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి సోంబాబు సీనియర్ నాయకులు అజపాక లక్ష్మణ్ తదితరులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు గత ఆగస్టు నెలలో ఇచ్చిన తీర్పు ఆధారంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఉద్యోగ నియామాల ప్రక్రియను చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టంగా పేర్కొన్నప్పటికీ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసా గుతున్న టీజీఎస్పీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్ వన్, గ్రూప్ 2 పరీక్ష ఫలితాలను విడుదల చేసి నియామకాలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా జస్టిస్ అత్తర్షమిం నివేదిక ఇచ్చిన వెంటనే ఉపకులాలకు వర్గీకరణ అమలు చేసి తగిన న్యాయం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చి ప్రస్తుతం మాదిగలను మోసం చేసే విధంగా ఉద్యోగ నియామకాల ప్రక్రియ చేపట్టడం మాదిగలను మోసం చేయడమేనని వారు తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఏబిసిడి వర్గీకరణ అమలు చేసి మాదిగ ఉపకులాలకు తక్షణమే న్యాయం చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేయడమే కాకుండా అవసరమైతే ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దళిత సంఘాల నాయకులు జానకిరాములు, డాక్టర్ కృష్ణ ,దండు శ్రీనివాసులు ,వెంకటన్న ,గాలి పంపు శ్రీనివాసులు, బోరెల్లి రాము తదితరులతో పాటుగా పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరసన దీక్షలకు టిఆర్ఎస్ నాయకులు మద్దతు పలకడం విశేషం.



ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రిలే నిరాహార దీక్షలకు పూనుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవీఎంల గోదాము : కలెక్టర్

**వనపర్తి టౌన్, మార్చి 12 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఈవీఎంల గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. బుధవారం ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును త్రైమాసిక తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీ ప్యాట్ల భద్రతకు చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మూడు నెలలకోసారి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీలు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే బుధవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదామును త్రైమాసిక తనిఖీల్లో భాగంగా నిశితంగా పరిశీలించినట్లు వివరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సిపిఎం నుంచి పరమేశ్వరచారి, బీఆర్ఎస్ నుంచి యుగంధర్‌రెడ్డి, బిజెపి నుంచి రామన్ గౌడు, అరవింద్, కాంగ్రెస్ నుంచి త్రినాథ్, టిడిపి నుంచి శంకర్, బీఎస్పీ నుంచి భరత్ తదితరులు ఉన్నారు.



ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

## సర్పంచులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**ఖిల్లాఘణపురం, మార్చి 12 ప్రభాతవార్త :** బుధవారం నుంచి ప్రారంభమవుతున్న అసెంబ్లీ సమావేశాలను అడ్డుకోవాలని రాష్ట్ర తాజా మాజీ సర్పంచ్ నాయకుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పలు గ్రామాలకు చెందిన తాజా మాజీ సర్పంచులు బుధవారం ఉదయం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరడంతో ఎస్సై సురేష్ గౌడ్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ సత్యం గౌడ్, హెడ్ కానిస్టేబుల్ బొట్టు శీను పలువురు పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ వెంకటరమణ తో పాటు పలువురు తాజా మాజీ సర్పంచులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలలో అనేక ప్రజా ఉపయోగ పనులు చేపట్టామని వాటిలో త్రాగు నీటితో పాటు డ్రైనేజీలు, క్రీడా ప్రాంగణాలు, పల్లెపార్కులు, సీసీ రోడ్లు, ట్రాక్టర్ కు సంబంధించిన డీజిల్ వీధి దీపాలకు చెందిన నిధులు ఒక్కో గ్రామానికి 10 లక్షల నుండి 25 లక్షల రావాల్సి ఉందని వీటిని వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. రెండు నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నెల రోజులలో ఒక్కో గ్రామపంచాయతీకి బకాయిలు పడ్డ పది లక్షల రూపాయల వరకు తాజా మాజీ సర్పంచ్‌లకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లిస్తామని మీడియా ముందు ప్రకటనలు చేశారని ఇంతవరకు ఎలాంటి చెల్లింపులు చేయలేదని వెంటనే మాజీ సర్పంచ్లకు రావాల్సిన బకాయి నిధులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.





తమకు బకాయి పడిన నిధులను వెంబడే చెల్లించాలని నినాదాలు చేస్తున్న తాజా మాజీ సర్పంచులు

## జ్యోతిర్లింగాల యాత్రికుడికి రూ.10 వేల ఆర్థిక సహాయం

**నవాబుపేట, మార్చి 12 ప్రభాతవార్త :** జ్యోతిర్లింగాల దర్శనానికి సైకిల్‌పై బయలుదేరిన యాత్రికుడికి రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని గ్రామస్తులు నాగిరెడ్డి అందించారు. మహబూబ్‌నగర్ అర్బన్ బోయపల్లి గ్రామానికి చెందిన మునిమంద మల్లేష్ గౌడ్ సైకిల్ యాత్రకు బయలుదేరిన సందర్భంగా దారి ఖర్చుల నిమిత్తం దైవచింతనతో మొదలుపెట్టిన యాత్ర సజావుగా సాగాలని గ్రామ ప్రజా ప్రతినిధి నాగిరెడ్డి మునిమంద మల్లేష్ గౌడ్‌కు రూ.10 వేల తన అకౌంట్లో ఫోన్ పే ద్వారా తనవంతు సహాయంగా అందించారు. మునిమంద మల్లేష్ గౌడ్ నాగిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపాడు. ప్రతి హిందువు ఆధ్యాత్మికత పెంపొందించుకోవాలనే భావనతో ఈ సహాయం అందజేశానని నాగిరెడ్డి తెలిపారు. సైకిల్ యాత్రికుడు మునిమంద మల్లేష్ దాదాపు 5 నెలల క్రితం బయలుదేరి ప్రస్తుతం నేపాల్‌లో తన యాత్ర కొనసాగిస్తున్నాడని గ్రామస్తులు తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనందించాలి

**మక్తల్, మార్చి 12 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని, మధ్యాహ్నం భోజనం తయారీలో వంట ఏజెన్సీ మహిళలు ఏమాత్రం రాజీ పడకుండా మెనూ ప్రకారం భోజనం తయారు చేసి విద్యార్థులకు వడ్డించాలని మక్తల్ ఎంపీడీవో రమేష్ అన్నారు. మక్తల్ మండలంలోని కాట్రేవుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజన సమయంలో విద్యార్థుల కోసం తయారు చేసిన వంటలను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా ఏకరూప దుస్తులు, పుస్తకాలు, నోటు పుస్తకాలను ప్రభుత్వం సమకూరుస్తుందని అన్నారు.అనంతరం పాఠశాలలో విద్యార్థుల హాజరు, ప్రగతికి సంబంధించిన రికార్డులను ఆయన తనిఖీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ అందజేత

**కోయిలకొండ, మార్చి 12 ప్రభాతవార్త :** మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి. కృష్ణ పార్టీ క్యాలెండర్, డైరీలను బుధవారం మండల టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాలెండర్, డైరీలలో టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు, భవిష్యత్తులో పార్టీ చేపట్టే కార్యక్రమాలను డైరీలో పొందుపరచడం జరిగిందన్నారు. మండలంలోని అన్ని గ్రామీణ ప్రాంతాలకు డైరీలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ హనుమంతు, బీసీసెల్ నాయకుడు వేణుకు డైరీ, క్యాలెండర్లను మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి.కృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచులు అరెస్టు

**ఉప్పునుంతల, మార్చి 12 ప్రభాతవార్త :** గతంలో పనిచేసిన సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని పెండింగ్ బిల్లుల రాష్ట్ర జేఏసీ నిలుపుమేరకు ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా మాజీ సర్పంచ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు మాట్లాడుతూ అక్రమ అరెస్టులకు తాము భయపడమని, తమ హయాంలో చేపట్టిన సిసి రోడ్డు బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బాలు నాయక్, అనంత ఇంద్రసేనారెడ్డి, నంద్యాల మల్లారెడ్డి, పర్వతాలు, తాడురు, పెద్దాపూర్, కంసాలి పల్లి మాజీ సర్పంచుల భర్తలు కృష్ణయ్య, కొత్త రవీందర్ రావు, రవి, తిప్పాపూర్ మాజీ సర్పంచ్ తనయుడు సర్వేష్, తదితరులు ఉన్నారు.

## ఛాత్రోపాధ్యాయులుగా విద్యార్థులు



**ఉప్పునుంతల,మార్చి 12 ప్రభాతవార్త :** తాము చదువుకుంటున్న పాఠశాలలో ఒక్కరోజు తోటి విద్యార్థులకు విద్యను అందించి ఔరా అనిపించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతలలో మైల్ స్టోన్ పాఠశాలలో 40 మంది విద్యార్థులు చాత్రోపాధ్యాయులుగా వ్యవహరించారు. చాత్రోపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు అందించిన బోధన పట్ల పలువురు అభినందించారు. విద్యార్థుల అందిస్తున్న బోధనను పలువురు తిలకించి, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం ఆ పాఠశాల కరస్పాండెంట్ ఉన్నికృష్ణన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారి ప్రగతి నివేదిక, విద్యార్థులు జరుపుకున్న స్వయం పరిపాలన దినోత్సవం పట్ల కాంప్లెక్స్ హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, ఎంఇఓ చంద్రశేఖర్, ఉపాధ్యాయ బృందం సభ్యులు జక్కా రామస్వామి, జగదీశ్వర్‌లు పాల్గొని వారిని ప్రత్యేకంగా అభినందించారు.ఈకార్యక్రమంలో మైల్‌స్టోన్ స్కూల్ కరస్పాండెంట్ ఉన్ని కృష్ణన్ , పొన్నగంటి దేవేందర్‌రెడ్డి, ఏడు కొండలు, నాగమణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

◆ సైబర్ నేరాలు, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ట్రాఫిక్ పోలీసులు



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**నారాయణపేట టౌన్, మార్చి12 ప్రభాతవార్త:** ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి సైబర్ నేరాలు, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ పోలీసులు అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని వీర్ సావర్కర్ చౌరస్తా రహదారి పై ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాల్‌రాజు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల చూపే మోస పూరిత ఆశలకు గురికారాదు అని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మార్కెట్‌కి వచ్చి పోయేటప్పుడు ఏమరపాటుగా ఉంటే మనకు తెలియకుండానే దొంగతనాలు చేస్తున్నారని, అలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని ప్రతి ఇంట్లో పెద్ద పెద్దవాళ్లకు పిల్లలకు చెప్పాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగా అవకాశం ఉంటుంది అని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానాతో పాటు జైలుకు పంపించడం జరుగుతుంది అని తెలిపారు. మద్యపానం సేవించడం వల్లఎక్కువగా రోడ్డు ప్రమాదాలుజరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఏక్కువ ఉంది వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. మీ ఇంట్లో చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని వాహనదారులు మెయిన్‌రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదన్నారు. టూ వీలర్స్‌పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, పరిమిత వేగంలో వాహనాలు నడపాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్‌వారికి సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు ఇమ్మానుయేలు, మోహన్ లాల్, వాహనదారులు పాల్గొన్నారు.

## ప్రారంభం కానీ ఇందిరమ్మ ఇంటి నమూనా నిర్మాణం



మండల కేంద్రంలో ప్రారంభానికి నోచుకోని ఇందిరమ్మ ఇంటి నిర్మాణ నమూనా పనులు

**ఇటిక్యాల, మార్చి12 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో లబ్ధిదారులు ఇందిరమ్మ నిర్మించుకునేందుకు మొదటగా మండల కేంద్రంలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి నమూనాను నిర్మిం చేందుకు గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణ నమూనాపై లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకుగాను నిర్ణయించారు. గత నెలలోమండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ నమూ నాను పూర్తి చేసేందుకు డిఈ నరేంద్రుడు ఆధ్వర్యంలో ముగ్గు పోశారు. కానీ నిర్మాణ పనులు మాత్రం జాడలేకుండా పోయాయి. అయితేగత జనవరి నెలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ లబ్ధిదా రులను గుర్తించి మంజూరు పత్రాలు ఇచ్చారు. బట్ల దీన్నే, గోపాల్ దిన్నె గ్రామాలలో ఫిబ్రవరి 28 మార్చి 1వ తేదీనపై గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు గృహ నిర్మాణ శాఖ డిఈ నరేంద్రుడు, ఎంపీడీవో మహమ్మద్ అజార్ మోహిద్దీన్, పంచాయతీ కార్య దర్శులు రాజశేఖర్, నరేష్‌ల ఆధ్వర్యంలో బట్లదిన్నెలో11 మంది, గోపల్ దిన్నెలో17 మందిదాకా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు లబ్ధిదారుల సొంత స్థలాలలో అధికారులు కొలతల ప్రకారం ముగ్గు పోశారు. కానీ పది రోజులు అవుతున్న ఇప్పటివరకు ఏఒక్క లబ్ధిదారుడు కూడా బేస్‌మెంట్‌ను పూర్తి చెయ్యలేదు. అదే విధంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టడానికి లబ్ధిదారుడు ఆసక్తిగా ఉన్న ఏ విధంగా ఇందిరమ్మ ఇండ్లను ఏ విధంగా నిర్మించుకోవాలో అర్థంకాక అయోమయంలో లబ్ధిదారులు ఉండిపోయారు..

## పంచాయతీ కార్మికుల చర్చ అసెంబ్లీలో జరగాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేష్

**బిజినేపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:** అసెంబ్లీ సమావేశాల్లో పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసే దిశగా బడ్జెట్ రూపొందించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేష్ డిమాండ్ చేశారు. పాలెం పంచాయతీ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. గత రెండు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని రానున్న పండుగ దినాలు పంచాయతీ కార్మికులు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ సమావేశాలలో గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రత్యేక హోదా కల్పించి పర్మినెంట్ చేయాలని కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని కారోబార్‌బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్మికులు నిరుపేద కుటుంబానికి చెందినవారు కాబట్టి ఇందిరమ్మ ఇళ్లలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి మోహనకృష్ణ, కృష్ణయ్య, వెంకటయ్య, బుచ్చయ్య, శ్రీశైలం, మశన్న, కొండయ్య, కుర్మయ్య, రామేశ్వరమ్మ, అంజనమ్మ పాల్గొన్నారు.

## రూ.2 లక్షలకు పైగా అప్పు ఉన్న రైతులకు రుణమాఫీ చేయాలి

◆ కేటీఆర్ యువసేన మక్తల్ నియోజకవర్గ కన్వీనర్ నరసింహనాయుడు

**మక్తల్ టౌన్, మార్చి 12 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం బ్యాంకులో రెండు లక్షల పైన అప్పులు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని మాయ మాటలు చెప్పడం హాస్యాస్పదమని, హామీలు నెరవేర్చని ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కేటీఆర్ యువసేన మక్తల్ నియోజకవర్గ మీడియా కన్వీనర్ నరసింహనాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు, ఈ సంవత్సరం పెట్టుబడులు కూలీల రేట్లు అధికంగా పెరగడంతో పంటల ద్వారా వచ్చిన డబ్బులు అసలుకే సరిపోలేదని వారు తెలిపారు. పెట్టుబడుల కోసం ప్రైవేటు వాళ్లతో అప్పు చేయడం వలన వడ్డీలు కట్టలేక పోతున్నామని రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని చేతగాని ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారని వారు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో హామీలు నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వంతో రుణమాఫీ కాక రైతులు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే ముఖ్యమంత్రి రెండు లక్షల రుణమాఫీని చేసి రైతులను ఆదుకోవాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

## మద్దూర్ మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

**మద్దూర్, మార్చి12 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపల్ నూతన కమిషనర్‌ను పట్టణ కేంద్రానికి చెందిన వివిధ పార్టీ నాయకులు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ అభివృద్ధికి కమిషనర్ సహకరించాలని పలువురు కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు భవాని శంకర్, కాంగ్రెస్ నాయకులు జంగంబాబు, గుత్తి పురుషోత్తం, చెన్నారెడ్డి, బిజెపి నాయకులు తలారి సాయిలు, రాఘవేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తమొల్గరలో ఎమ్మెల్యే జీఎంఆర్ చొరతవతో నీటివసతి

**భూత్పూర్, మార్చి 12, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం కొత్తమొల్గర గ్రామంలోని బుడగ జంగాల కాలనీలో గత కొన్నేళ్లు తాగునీటి కటకట ఏర్పడగా, ఈ విషయాన్ని కాలనీవాసులు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన కేఎస్ఆర్ ఈ అంశాన్ని ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే జీఎంఆర్ కొత్తమొల్గర బుడగ జంగాల కాలనీలో తాగునీటి పరిష్కారానికి తక్షణంబోర్ వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించగా, ఎమ్మెల్యే జీఎంఆర్ ఆదేశాల మేరకు బుధవారం బోర్ మోటార్‌ను పంపి నీటి సమస్యను పరిస్కరించారు. తమ సమస్యను తక్షణం పరిష్కరించిన ఎమ్మెల్యే జీఎంఆర్‌కు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో పాటు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి నాయకులు ప్రతాప్‌రెడ్డి, మలిశెట్టి వెంకటేష్, రవీందర్‌రెడ్డి, జగదీష్‌గౌడ్, వడ్డే శ్రీనివాసులు, రావులపల్లి మధు ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.



కొత్తమొల్గరలో ఎమ్మెల్యే జీఎంఆర్ చొరవతో బోరు వేయిస్తున్న కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు

## మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుంది

◆ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ◆ ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




సమావేశంలో మాట్లాడుతున్న మాట్లాడుతున్న కలెక్టర్, ఎమ్మెల్యే

**గద్వాల, మార్చి 12 ప్రభాతవార్త:** మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా సమాజంలో ప్రతి ఒక్కరు మహిళ సాధికారతకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ శాసన సభ్యుడు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, జిల్లాలో 30 నుండి 40 మంది మహిళా అధికారులు వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇందులో జిల్లా అధికారులుగా, ఎంపీడీఓలు, తహాశీల్దార్ లుగా విధులను నిర్వహిస్తున్నారని, రాజకీయంగా కూడా మహిళలు రాణించేందుకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలుగా రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఎంపీ, ఎమ్మెల్యే కోటాలలో కూడా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆకాంక్షించారు. మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించి, మహిళా అభివృద్ధికి తోడ్పడాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం ఉచిత సేవలు, విద్య, ఉపాధి అవకాశాలు అందిస్తుందని తెలిపారు. మహిళల సాధికారత కోసం 33 శాతం విద్యా అవకాశాలు, 33శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించి ప్రోత్సహించబడుతోందన్నారు. అందరూ దీనిని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని సూచించారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా అరికట్టడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన కొరకు అవగాహన కల్పించి, బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలని సూచించారు. మహిళలకు తగిన విద్య, ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం అందించడంతో పాటు, వారి ప్రత్యేక ప్రతిభను గుర్తించి సమాన అవకాశాలు కల్పించాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో సమాన హక్కులు పొందుతూ, తమ ప్రతిభను చాటుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా మహిళలకు జిల్లా కలెక్టర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని, ఆ దిశగా మహిళలకు వారి అభిరుచి మేరకు సంక్షేమ పథకాలను రూపొందించి అందించడం జరుగుతుందని అన్నారు. మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా సమాజంలో ప్రతి ఒక్కరు మహిళా సాధికారతకు తోడ్పడాలని కోరారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ, మహిళల పాత్ర సమాజంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిందని, పురాణాలలో కూడా మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఉందనిఅన్నారు. మహిళలు, గర్భిణి స్త్రీలు ఆరోగ్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మంచి పౌష్టిక ఆహారాన్ని అందజేయడం జరుగుతుందని అన్నాను. మహిళలు ఆరోగ్యంగా ఉంటేదేశం అభివృద్ధి చెందుతుందని, సతి సహగమనం నుండి వీర నారులుగా మహిళలు అభివృద్ధి చెందారని అన్నారు. మహిళల పట్ల చులకన భావం ఉండకూడదని, ఇందిరా గాంధీ లాంటివారు దేశాన్ని పాలించడం జరిగిందని గుర్తు చేశారు. మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కలిగిస్తే ప్రపంచంలో భారతదేశం అభివృద్ధి చెందే విధంగా మహిళలు ముందుకు సాగుతారనిఅన్నారు. కుటుంబంలో కొడుకుతో సమానంగా కూతురును చూసుకోవాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, నిర్వహించిన వివిధ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విజేతలకు, మహిళ ఉద్యోగినులకు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సునంద, డీసీపీఓ నర్సింలు, మహిళా అధికారులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత, పోరాటంతోనే విజయం

◆ 68 ఏండ్ల సుదీర్ఘ చరిత్ర గల యూనియన్
◆ గ్రామీణ విలేకరులకు అక్రిడిటేషన్ కల్పించిన ఘనత టీయూడబ్ల్యూజేది
◆ మహబూబ్‌నగర్ జిల్లాలో సభ్యత్వాలు విజయవంతం చేయాలి
◆ మహాసభలకు సమాయత్తం కావాలి : టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్



అడహక్ కమిటీ సభ్యులతో మధు గౌడ్, జిల్లా నాయకులు

**మహబూబ్‌నగర్, మార్చి12 ప్రభాతవార్త:** ఐక్యతగా ఉండి పోరాటం చేస్తేనే అన్ని సందర్భాల్లో అన్ని విషయాల్లో విజయం సాధిస్తామని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని వాసవి విద్యార్థి వసతిగృహంలో ఏర్పాటు చేసిన యూనియన్ మహబూబ్‌నగర్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో ప్రస్తుత యూనియన్ జిల్లా కమిటీని రద్దు చేశారు. ఈ సందర్భంగా మధుగౌడ్ మాట్లాడుతూ మనందరం ఐక్యతతో ఉండి పోరాటం చేస్తే మన సమస్యల పరిష్కారం సాధించుకుంటామన్నారు. టియుడబ్ల్యూజే యూనియన్ పోరాటం మూలంగా అక్రిడిటేషన్‌వచ్చాయని గుర్తు చేశారు. యాజమాన్యం గ్రామీణ ప్రాంత విలేకరులను గుర్తించకుండా ఉంటే మన యూనియన్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో సూర్యాపేటలో ఆనాటి సీఎం బాబు దృష్టికి తీసుకెళ్లి వర్కింగ్ జర్నలిస్టులుగా గుర్తింపు తెచ్చుకున్నామని గుర్తు చేశారు. తమది ఏ రాజకీయ పార్టీకి కొమ్ము కాసే యూనియిన్ కాదని, మనది విలువలతో ఉంటూఎన్నో త్యాగాలు చేసిన యూనియన్ అన్నారు. 68 సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన యూనియిన్ నేటికీ జర్నలిస్టుల సంక్షేమ కోసం పోరాటం చేస్తున్నదని పేర్కొన్నారు. జర్నలిస్టుల పక్షాన పోరాటం చేస్తున్న ఏకైక యూనియిన్ ఐజేయు అని తెలిపారు. పవిత్రమైన జర్నలిజన్ని అపవిత్రం చేయడానికి సమాజంలో కొందరు పని కట్టుకుని రోజూ వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ న్యూస్ రాయడం, తమ మనుగడ కోసం ఈ వృత్తిని నాశనం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఇలాంటి దుష్టశక్తులకు తమ యూనియన్ వ్యతిరేకమన్నారు. ఈ క్రమంలో జర్నలిస్ట్ రంగాన్ని, రంగంలో విలువలను కాపాడడానికి మన నాయకుడు కరెక్ట్ పర్సన్ అనిప్రెస్ అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డిని నియమించడం జరిగిందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ నాయకత్వంలో పని చేయడం చాలా సంతోషంగా భావిస్తున్నామని, ఒక నిబద్ధతతో జర్నలిస్ట్ వృత్తిలో పని చేస్తూ యూనియన్ కోసం నిరంతరం శ్రామిస్తున్నారని అలాంటి నాయకత్వంలో మనమంతా కలసి కట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. యూనియన్‌లో క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని వీలైనంత త్వరితగతినసభ్యత్వాల నమోదు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం సభ్యులందరి ఆమోదంతో ప్రస్తుత జిల్లా కార్యవర్గాన్ని రద్దు చేస్తూ, 9మంది సభ్యులతో అడహక్ కమిటీని ప్రకటించారు. అడహక్ కమిటీ సభ్యులుగా శేఖర్ గౌడ్, విజయరాజు, బిజీ రామాంజనేయులు, కె వెంకట్, సతీష్‌రెడ్డి, ముజీబ్, పేట వెంకటయ్య, గోకులం వెంకటేష్, నరేందర్‌ను ప్రకటించారు. కార్యక్రమంలో అడహక్ కమిటీ సభ్యుడు అహ్మద్ పాషా, యూనియన్ జిల్లా నాయకులు శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్ సాహితీలో ప్రతిభోత్సవం

-హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్, ఎంఈఓ




ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు షీల్డ్‌లు అందజేస్తున్న ఎంఈఓ ఉషారాణి

**భూత్పూర్, మార్చి 12, ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణ కేంద్రంలోని సాహితీ కాన్సెప్ట్ స్కూల్‌లో బుధవారం ప్రతిభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు మండల విద్యాధికారి ఉషారాణి హాజరై వివిధ అంశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, షీల్డ్‌లు, మెమొంటోలు అందజేశారు. స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సత్యనారాయణ(సత్యం) నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్కూల్‌కు చెందిన పలువురు విద్యార్థిని విద్యార్థులు వివిధ అంశాలలో తమ ప్రతిభను కనబర్చారు. ఈ కార్యక్రమానికి రిటైర్ట్ టీచర్ మొహ్మద్ ఆహ్మద్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ 25 శాతం రాయితీపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 12 ప్రభాతవార్త:** ప్రస్తుతం ఎల్ఆర్ఎస్ 25శాతం రాయితీపై ప్రజలకు అవగాహన కల్పించాలని మునిసిపల్ కమిషనర్ నరేష్ బాబు అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మునిసిపల్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్, డాక్యుమెంట్ రైటర్స్, ఎల్టిపీస్, రియల్ ఎస్టేట్ ఏజెంట్లకుసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ నరేష్‌బాబు మాట్లాడుతూ అనధికార లేఅవుట్లలోని ప్లాట్లు, లేఅవుట్లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31, 2025 లోగా క్రమబద్ధీకరించి ఫీజు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని అన్నారు. ప్రభుత్వం జీవో నెంబర్ 28 తేదీ 20.02.2025 ద్వారా ఎల్ఆర్ఎస్ కట్టుకునేందుకు అవకాశం కల్పించిందని అన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సబ్ రిజిస్ట్రార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వికాస్‌తో పాటు, ఎల్టిపీలు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆకర్షణకు గురికారాదు

**నారాయణపేట టౌన్, మార్చి 12 ప్రభాతవార్త:** విద్యార్థులు ఆకర్షణ గురి కారాదని షీటీం పోలీసు అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు బుధవారం సాయి విజయ నగర్ కాలనీలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థులకు షీటీంపోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, విద్యార్థి దశలో ఆకర్షణ గురికారాదని, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, మహిళలపై వేధింపులు, బ్లాక్‌మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్‌ఫోన్‌లో బ్యాడ్ కామెంట్స్, రాంగ్ కాల్స్ రాంగ్ మెసేజెస్ మొదలగు సమస్యలపై విద్యార్థులకు షిటీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షిటీం పోలీసులు బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువు పూర్తిగా కాకుండానేమధ్యలో ఆపేసి ప్రేమ, వ్యామోహం అంటూ తెలిసి తెలియని వయసులో ఆకర్షణకు గురై ప్రేమ పేరుతో లేచి పోవడం జరుగుతుంది. అలాంటి వాటికి దూరంగా ఉండాలని తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకొని చదివిస్తున్నారని, వాళ్ళను దృష్టిలోఉంచుకొని అలాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. మహిళలకు విద్యార్థులకు షిటీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, వేధింపులకు గురైన షీటీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు, లేదంటే షీటీం నెంబర్ 8712670398కి కాల్ చేసి సమస్యని చెప్పవచ్చని కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచడం షీటీం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. అలాగే ఏహెచ్‌టియుమానవ అక్రమ రవాణా జరగకుండా నివారించుటకు పనిచేస్తుంది అని తెలిపారు. అలాగే విద్యార్థులు సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగాఉండాలనిసైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీనెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమానికిషిటీమ్ పోలీసులు బాలరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు భూత్పూర్‌కు ఎమ్మెల్యే జీఎంఆర్ రాక

**భూత్పూర్, మార్చి 12, ప్రభాతవార్త:** దేవరకద్ర ఎమ్మెల్యేజి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) గురువారం భూత్పూర్ పట్టణానికి వస్తున్నారు. పట్టణ కేంద్రంలోనికెఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగే ఠాగూర్ మెమోరియల్ స్కూల్‌ఆరో వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఎమ్మెల్యే జీఎంఆర్‌తో పాటు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు బిలక్ష్మణ్, భూత్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు భూత్పూర్‌తహశిల్దార్ జయలక్ష్మి, మండల విద్యాధికారిణి ఉషారాణి, ఎంపీడీఓ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సనాతన బాలస్వామిలతో పాటు వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొంటారని ఠాగూర్ మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ గొడుగు వెంకటయ్య తెలిపారు.

## సోషల్ అవేర్నెస్‌పై పోలీస్ కళాబృందం ప్రదర్శన

■ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ విక్రమ్

**నవాబుపేట, మార్చి 12 ప్రభాతవార్త:** సోషల్ అవేర్నెస్‌పై మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో సైబర్ జాగ్రతా దివస్ జిల్లా పోలీసు కళాబృందం వారిచే బుధవారం కళా ప్రదర్శనతో బాల్య వివాహాలపై, మహిళలపైజరుగుతున్న లైంగిక వేధింపుల దాడులపై, రోడ్డు ప్రమాదాలు వాటి సూచనలు జాగ్రత్తలు, కుల మతాల వివక్షపై యువతి యువకుల అక్రమ రవాణా మాదకద్రవ్యాలు ఆత్మహత్యలపై మనోధైర్యాన్ని నింపే సందేశాలతో పాటలతో, మాటలతో పోలీసు కళాబృందం వారిచే పోమాల గ్రామంలో గ్రామస్తులందరినీ సమావేశపరిచి వారికిపలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కాలా బృందం నవాబుపేట పోలీసు అధికారులు ఎస్సై విక్రంతో పాటు ఉన్నతాధికారులు గ్రామస్తులు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మద్దూర్ మున్సిపల్ నూతన కమిషనర్‌గా శ్రీకాంత్

**మద్దూర్, మార్చి 12 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా శ్రీకాంత్ బుధవారం రోజు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన నల్గొండ జిల్లా మోత్కూర్ నుంచి మద్దూర్ మున్సిపాలిటీకి బదిలీపై వచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్నతన దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు.

## ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న వాహీద్

**మద్దూర్, మార్చి 12 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీ పరిధిలోని రేణువట్ల గ్రామానికి చెందిన వహీద్ గతంలో నారాయణపేట కళాశాలలో కాంట్రాక్ట్ బేసిక్‌గా విధులు నిర్వహించారు. బుధవారం రోజు ప్రభుత్వం కళాశాల ఉపాధ్యాయునిగా రసాయన శాస్త్రంలో రవీంద్ర భారతిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా మహబూబ్‌నగర్ ఎనుగొండ లెక్చరర్‌గా నియామక పత్రం తీసుకోవడం జరిగిందని కుటుంబ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

## గజలేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న నాయకులు

**నారాయణపేట టౌన్, మార్చి 12 ప్రభాతవార్త:** నారాయణపేట మండలం పెరపళ్ళ గ్రామంలో గజలేశ్వరి అమ్మవారి జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హనుమంతు, శరబ్ నాగరాజు, నాగరాజు, దామరగిద్ద మండల సింగిల్‌విండో అధ్యక్షులు పుట్టి ఈదప్పతో బాటు తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అమ్మవారి సన్నిధిని చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రెట్టపట్ల కార్యక్రమం నిర్వహించారు. విజేతలైన వారికి బహుమతులు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులతో పాటు, కార్యకర్తలు, భక్తులు తదితరులు ఉన్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్

**భూత్పూర్, మార్చి 12, ప్రభాతవార్త :** భూత్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సత్తూర్‌బస్వరాజ్‌గౌడ్ బుధవారం పెద్దతండా గ్రామపంచాయతీ పరిధిలోని లోక్యాతండాలో జరిగిన మాన్య నాయక్ కూతురి వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు. మాజీ చైర్మన్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు టి మురళిధర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, నాగయ్య, బోలశేఖర్ తదితరులు హాజరై నూతన వధూవరుల్ని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## దాతృత్వం చాటిన మర్రి జనార్దన్‌రెడ్డి

**బిజినేపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:** గంగారం గ్రామానికి చెందిన పానుగంటి కృష్ణ రోడ్డు ప్రమాదంలో వికలాంగుడిగా మారడంతో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి రూ. 4వేలు సొంత డబ్బులు అందించి దాతృత్వం చాటుకున్నారు. ప్రతినెల రూ.4వేలు అందేలా చూస్తానని పానుగంటి కృష్ణకు ఫోన్లో హామీ ఇచ్చారు. వికలాంగుడిగా మారిన తనకు ప్రభుత్వం నుండి పింఛన్ మంజూరు కాకపోవడంతో సోషల్ మీడియా ద్వారా తన బాధను పంచుకున్నాడు. విషయం కాస్త వైరల్ కావడంతో స్పందించిన మాజీ ఎమ్మెల్యే ప్రతినెల రూ.4 వేలు అందేలా చూస్తానని హామీ ఇచ్చి మానవత్వం చాటుకున్నారు. మొదటి నెలగా బుధవారం మాజీ సర్పంచ్ గుండ్లపల్లి శేఖర్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు రవి కుమార్ శర్మ మోహన్‌రెడ్డి నగదు అందించారు. ఈ కార్యక్రమంలో మిద్దెబాబు, మైబుస్, బొందయ్య, స్వామి, పిట్టల తిరుపతయ్య, నరసింహారెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోండి

**లింగాల, మార్చి 12 ప్రభాతవార్త:** జాబ్ కార్డు కల్గిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి లలిత అన్నారు. బుధవారం మండల పరిధిలోని సూరపూర్ గ్రామంలో ఉపాధిహామీ పనులుచేపట్టారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శి లలిత మాట్లాడుతూ గ్రామంలోని వివిధ రకాలైన పనులు చేపడుతున్నామని, ఉపాధిపనులను సద్విని యోగంచేసుకోవాలని కోరారు. పంచాయతీ ఉపాధి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఉపాధి పనికి హాజరు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో టిఏ వెంకటేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ పాల్గొన్నారు.

## డెకత్లాన్ యాప్‌లో మోసపోయి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**లింగాల, మార్చి 12 ప్రభాతవార్త:** అత్యాశతో డెకత్లాన్ యాప్‌లో పెట్టుబడి పెట్టి మోసపోయిన సంఘటన లింగాల మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని క్యాంపు రాయవరం గ్రామానికి చెందిన మర్యాద రాంరెడ్డి, సంగనమోని శ్రీశైలం, జీల్గుపల్లి గ్రామానికి నేనవత్ మహేష్‌లు అధిక అదాయం వస్తుందని డెకత్లాన్ యాప్‌లో మోసపోయినట్లు తెలిపారు. ఈ యాప్‌లో మర్యాద రాంరెడ్డి రూ.42,700, సంగణమోని శ్రీశైలం రూ.65,103, జీల్గుపల్లి గ్రామానికి నేనావత్ మహేష్ రూ.43,711లు యాప్ లో మోసపోయామని గ్రహించి బుధవారం పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

## గుండాల దేవాలయ హుండీ లెక్కింపు

**వెల్దండ, మార్చి 12 ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా విరజిల్లుతున్న గుండాల దేవాలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయంలో ఏర్పాటు హుండీలో భక్తులు వేసిన కానుకలు రూ.1లక్ష 63 వేల 567 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఈఓ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరము జనవరి 24వ తేదీ నాడు హుండీలకు సీలు వేసి బ్రహ్మోత్సవాలు పూర్తయిన తర్వాత బుధవారం లెక్కించారు. దేవాలయ ఆదాయంలో టెంకాయలు ప్రసాదం అవి వేరుగా ఉన్నాయని అన్నారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం దేవాలయ ఆదాయం కొంత తగ్గింది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సందీప్ రెడ్డి, ఈఓ ప్రసాద్, పర్వత్ రెడ్డి, వైస్ చైర్మన్ అరుణ్‌నాయక్, పాలక మండలి సభ్యులు అంజయ్య, లింగమయ్య, తిరుపతయ్య, దేవాలయ అర్చకులు అఫీషియల్ మెంబర్ శివప్రసాద్ శర్మ, సంతోష్ శర్మ, నరహరి శర్మ, సురేష్ శర్మ పాటు తదితరులు ఉన్నారు.

